విద్యార్థులకు వరం సీఎం అల్పాహారం

- సంగారెడ్డి జిల్లాలో 1272 ప్రభుత్వ పాఠశాలల్లో 1.25 లక్షల మంది విద్యార్థులు
- నేడు పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభం
- 5 నియోజకవర్గాల్లోని ఒక్కో పాఠశాలలో అమలు
- దసరా నుంచి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ప్రారంభం

పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 5: ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు చెప్పిన మాట ఎంత వాస్తవమో విద్యను నేర్చుకునే వారికి సరైన ఆహారం అందించడం కూడా అంతే వాస్తవం. రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు నిరుపేద కుటుంబాలవి. అలాంటి ఇండ్ల నుంచి సర్కారు బడికి వెళ్లే విద్యార్థులు ఉదయం పూట తిన కుండానే వెళ్తుంటారు. సరైన భోజనం లేక విద్యార్థి ఆరోగ్యం కుంటుపడుతుంది. దీంతో చదువుపై అంత శ్రద్ధ వహించడం కష్టమే. ఈ పరిస్థితిని గ్రహించిన సీఎం కేసీఆర్ ప్రతి పేద విద్యార్థికి ఉదయం పూట అల్పాహారం అందించాలనే లక్ష్యంతో సీఎం అల్పాహారం పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 6న జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఈ పథకాన్ని శుక్రవారం ప్రారంభించనున్నారు. సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, కలెక్టర్ శరత్, టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ హాజరుకానున్నారు. ప్రతి మనిషికి విద్య, వైద్యం అనే కనీస సౌకర్యాలు ఎంతో ముఖ్యమన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటిగా పేదల చెంతకు చేరుతున్నాయన్నారు. విద్యతోనే జీవితాలు మారుతాయనే ఉద్దేశంతో ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. సర్కారు బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులు, మధ్యాహ్న భోజనం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సీఎం అల్పాహార పథకాన్ని అమలుకు శ్రీకారం చుట్టింది. దసరా సెలవుల తరువాత జిల్లాలోని 1272 ప్రభుత్వ పాఠశాల్లో ఈ పథకాన్ని అమలుచేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు.

లక్షా 25 వేల మంది విద్యార్థులకు లబ్ధి

సంగారెడ్డి జిల్లాలోని మొత్తం 1272 ప్రభుత్వ పాఠశాలల్లో లక్షా 25 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సీఎం అల్పాహారంతో వారందరికీ లబ్ధి చేకూరనున్నది. జిల్లాలోని ఆయా యాజమాన్యాల వారీగా పాఠశాలలు ఇలా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పాఠశాల 1, కేంద్రీయ విద్యాలయాలు 2, కేజీబీవీ 17, మదర్సా అన్ రికగ్నైజ్‌డ్ 10, మినీ గురుకులం 1, మైనార్టీ వెల్ఫేర్ 12, మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలు 12, ఎంపీపీ, జడ్పీపీ పాఠశాలలు మొత్తం 1,220, ప్రైవేట్ ఎయిడెడ్ 5, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ 431, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ (సీబీఎస్ఈ) 12, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ (ఐసీఎస్ఈ) 1, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు 37, రాష్ట్ర ప్రభుత్వ (డీఎన్‌టీ) 5, టీఎస్ మోడల్ స్కూల్స్ 10, టీఎస్ సోషల్ వేల్ఫేర్ గురుకులాలు 11, టీఎస్ ట్రైబల్ వెల్ఫేర్ 6, టీఎస్ఆర్ ఈఐ సొసైటీ స్కూల్స్ 2, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలు 4, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి.

సీఎం అల్పాహార పథకం మెనూ

సోమవారం : ఇడ్లీ, సాంబార్ లేదా గోధుమ రవ్వ ఉప్మా, చట్నీ

మంగళవారం : పూరి, ఆలు కూర్మ లేదా రవ్వ, సాంబారుతో కూడిన టామాట బాత్

బుధవారం : ఉప్మా, సాంబారు లేదా రైస్ రవ్వ కిచిడి, చట్నీ

గురువారం : మిల్లెట్ ఇడ్లీ, సాంబారు లేదా పొంగల్, సాంబారు

శుక్రవారం : ఉగ్గాని, పోహా, మిల్లెట్ ఇడ్లీ, చట్నీ లేదా గోధుమ రవ్వ కిచిడి, చట్నీ

శనివారం : పొంగల్, సాంబారు లేదా విజిటబుల్ పులావ, రైత, ఆలు కుర్మ

ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం

సీఎం కేసీఆర్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఉదయం పిల్లలందరికీ అల్పాహారం పథకం ఒక బూస్ట్‌గా మారనున్నది. విద్యార్థులు సమయానికి తగిన ఆహారం తీసుకున్నప్పుడే విద్యలోనూ రాణిస్తారు. జిల్లాలో తొలుత 5 నియోజకవర్గాల్లోని ఒక్కో పాఠశాలలో నేడు ఈ పథకం ప్రారంభిస్తున్నాం. దసరా సెలవుల అనంతరం అన్ని పాఠశాలలో అమలుచేస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులు అందిస్తున్నాం. – వెంకటేశ్వర్లు, డీఈవో, సంగారెడ్డి

గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ హేమలత, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గృహలక్ష్మితో సొంతింటి కల సాకారం

జడ్పీ చైర్‌పర్సన్ హేమలత, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్, అక్టోబర్ 5: గృహలక్ష్మి పథకంతో పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల సాకారం అవుతుందని జడ్పీ చైర్‌పర్సన్ హేమలతా శేఖర్‌గౌడ్, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎలక్షన్‌రెడ్డి అన్నారు. గురువారం మనోహరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులు 625 మందికి ప్రొసీడింగ్ పత్రాలు, బతుకమ్మ చీరలు, యువతకు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు గృహలక్ష్మి పథకంలో రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నదన్నారు. పండుగల సందర్భంగా దుస్తులు పంపిణీ చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో 'గడా' ప్రత్యేకాధికారి ముత్యం రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, సీఎం కేసీఆర్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి చిట్కుల మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ పురం నవనీతారవి, వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, ఎంపీటీసీ లతావెంకట్‌గౌడ్, ఎంపీడీవో యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల సంపూర్ణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం, అక్టోబర్ 5: గ్రామాల సంపూర్ణ అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణ కళాశాల నుంచి ఖాజీపల్లి గ్రామం వరకు సీసీ రోడ్డు, ఖాజీపల్లి నుంచి బొల్లారం వెళ్లే రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, మినీ ట్యాంకు ప్రారంభోత్సవం, 181 కాలనీలో గాంధీ విగ్రహాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ తెలంగాణలో పట్టణాలు, పల్లెలు సమాంతరంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఖాజీపల్లి గ్రామం లో నుంచి బొల్లారం వెళ్లేందుకు రోడ్డు ఇరుకుగా ఉండడంతో కొన్ని ఇండ్లు తొలగించి రోడ్డును వెడల్పు చేస్తూనే, ఇండ్లు కోల్పోయిన వారికి ఇటీవలే 181 సర్వే నంబర్‌లో 120 గజాల స్థలాన్ని ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వెంకటేశంగౌడ్, సర్పంచ్ చిట్ల సత్యనారాయణ, ఎంపీటీసీ ఆకుల భార్గవ్, ఉప సర్పంచ్ బాలమణి ఆంజనేయులు, నాయకులు ఆకుల నవీన్ కుమార్, గద్దె నర్సింహా, అశోక్‌కుమార్, అరికెల మహేశ్, నరేశ్, కిరణ్, వరుణ్, మద్దూరి పెంటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380
★ Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387

పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శం - ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

సర్దార్ పాపన్నగౌడ్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 5: గౌడ కులస్తుల సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై సర్దార్ పాపన్నగౌడ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్‌చెరులోని సాకి చెరువు కట్టపై సర్దార్ పాపన్నగౌడ్ కాంస్య విగ్రహాన్ని త్వరలోనే పెట్టిస్తామన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శమన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ గౌడ కులస్తుల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయిస్తున్నారన్నారు. 50 ఏండ్లు నిండిన ప్రతి గీత కార్మికుడికి రూ.2016 పింఛన్ అందజేస్తున్నారన్నారు. వైన్ షాపుల నిర్వహణలో 15 శాతం రిజర్వేషన్లు ఇచ్చి గౌడ వర్గాలకు వ్యాపార అవకాశం కల్పించారన్నారు. డివిజన్‌లో గౌడ కులస్తులకు 500 గజాల స్థలాన్ని త్వరలోనే కేటాయిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ సుప్రజా వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గూడెం మధుసూదన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పాండు, పట్టణ అధ్యక్షుడు అప్జల్, ప్రమోద్‌గౌడ్, సంఘం ప్రతినిధులు వెంకటేశ్‌గౌడ్, రాజుగౌడ్, ధన్‌రాజ్‌గౌడ్, ప్రతాప్‌గౌడ్, టీంకుగౌడ్, వేణుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, దుర్గయ్యగౌడ్, సుధాకర్ గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం లక్ష్యం

- చింతా ప్రభాకర్ గెలుపునకు సహకరించండి
- రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్

మాట్లాడుతున్న టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, అక్టోబరు 5: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్ అన్నారు. గురువారం సంగారెడ్డిలోని టీఎన్‌జీఓస్ భవన్‌లో జిల్లా విశ్రాంతి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి దేవీప్రసాద్, టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్, టీఆర్‌జీవోస్ కేంద్ర కమిటీ అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమలుచేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు అనుకరిస్తున్నాయన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజలకు నిరంతర సేవకుడిగా పని చేస్తున్న సీఎం కేసీఆరేనన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. కేంద్రం ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోలేదన్నారు. ప్రజా సేవకుడు చింతా ప్రభాకర్‌ను గెలిపించి శాసనసభకు పంపించాలని కోరారు.

పని చేస్తున్న ప్రభుత్వాన్ని దీవించండి

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని మళ్లీ దీవించాలని టీఎన్‌జీవోస్ కేంద్ర కమిటీ అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ అన్నారు. మంచి పని చేసే ప్రభుత్వాన్ని విమర్శించే పార్టీలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. విశ్రాంతి ఉద్యోగులు చింతా ప్రభాకర్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.

ప్రజల సేవకుడిగా పనిచేస్తా...

నిండు మనసుతో తనను ఆశీర్వాదించాలని, ప్రజా సేవకుడిగా పనిచేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతాప్రభాకర్ అన్నారు. అందరి సమస్యలు పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, తనను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ చిల్వరి చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బక్కారెడ్డి, జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.వెంకటేశ్వర్లు, పెరుమాళ్ల నర్సింలు, నాయకులు కాసాల రాంరెడ్డి, ఎన్ఆర్ఐ షకీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657